క్లుప్తంగా

పరీక్ష సమయంలో అప్రమత్తంగా ఉండాలి

● విద్యార్థులకు జేసీ,సబ్ కలెక్టర్ సూచన



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న జేసీ గోపాలకృష్ణ, సబ్ కలెక్టర్ రాహుల్‌మీనా

మార్కాపురం: పదో తరగతి విద్యార్థులు పరీక్ష సమయంలో అప్రమత్తంగా ఉండాలని జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ, సబ్‌కలెక్టర్ రాహుల్‌మీనా సూచించారు. టెన్త్ విద్యార్థులు పరీక్షా సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎస్టీయూ ఆధ్వర్యంలో రూపొందించిన ఫాంప్లేట్‌ను సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించారు. విద్యార్థులకు ఉపయుక్తంగా ఉండేలా ఫాంప్లేట్‌ను రూపొందించిన ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రయ్య తదితరులను అభినందించారు. కార్యక్రమంలో ట్రైనీ సబ్‌కలెక్టర్ సౌర్యమాన్ పటేల్, ఎస్టీయూ నాయకులు విఠల్, ఫ్రాన్సిస్, రవికుమార్, హనుమంతరావు, శ్యామలాదేవి తదితరులు పాల్గొన్నారు.

నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి

తర్లుపాడు: టెన్త్, ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని జీసీడీఓ ప్రమోద సూచించారు. బుధవారం మండలంలోని కలుజువ్వలపాడు కేజీబీవీ పాఠశాలను ఆమె తనిఖీ చేశారు. విద్యార్థులతో ఆమె మాట్లాడి పరీక్షలు ఎలా రాస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. 8, 9 తరగతి విద్యార్థుల ట్యాబ్‌లను పరిశీలించారు. ప్రభుత్వం అందిస్తున్న విద్యా వనరులను అందిపుచ్చుకోవాలని సూచించారు. ప్రిన్సిపాల్ మారుతీదేవి, సిబ్బంది ఉన్నారు.

మంచి ఫలితాలు సాధించండి

కొనకనమిట్ల: పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎంఈఓలు ఎస్కే డాంగే షరీఫ్, కె.నరసింహారావు విజ్ఞప్తి చేశారు. బుధవారం కొనకనమిట్ల జెడ్పీ ఉన్నత పాఠశాలలో టెన్త్ విద్యార్థుల వీడ్కోలు సభ నిర్వహించారు. సమయాన్ని వృథా చేయకుండా కష్టపడి చదవాలని సూచించారు. ముందుగా సరస్వతీ పూజ నిర్వహించారు.

పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ

మార్కాపురం టౌన్: మార్కాపురం పట్టణంలో పారిశుధ్యం మెరుగుదలపై సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని కమిషనర్ కిరణ్ సూచించారు. బుధవారం వేకువజామునే ఆయన పట్టణంలోని వివిధ ప్రాంతాలను తనిఖీ చేసి సిబ్బందికి సూచనలిచ్చారు. సిబ్బంది గైర్హాజరైతే చర్యలు తప్పవని హెచ్చరించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాయబ్‌రసూల్ ఉన్నారు.

కాలువ అభివృద్ధి పనులు ప్రారంభం

పొదిలి: పట్టణంలోని అలుగు వాగు కాలువ అభివృద్ధి పనులను బుధవారం ప్రారంభించారు. అలుగువాగు కాలువలో చిల్లచెట్లు పెరిగిపోయి, మురుగు ఎక్కడికక్కడ నిల్వ ఉండటంతో స్థానికకంగా నివాసం ఉంటున్నవారు ఇబ్బంది పడుతున్నారు. సమస్య తీవ్రతను స్థానిక వైఎస్సార్ సీపీ నేతలు మార్కాపురం నియోజకవర్గ ఇన్‌చార్జ్ అన్నా రాంబాబు దృష్టికి తీసుకవెళ్లడంతో వెంటనే స్పందించారు. కమిషనర్ చంద్రశేఖరరెడ్డి పర్యవేక్షణలో కాలువ అభివృద్ధి పనులు చకచకా సాగుతున్నాయి.

సీఎం వైఎస్ జగన్‌కు ఘన స్వాగతం



సీఎం వైఎస్ జగన్‌కు వినతిపత్రం ఇస్తున్న ఉడుముల శ్రీనివాసరెడ్డి



వైఎస్ జగన్‌తో చిర్లంచర్ల బాలమురళీకృష్ణ



కామూరి రమణారెడ్డి..



వెన్నా హనుమారెడ్డి దంపతులు..

గిద్దలూరు: వెలిగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేసేందుకు బుధవారం జిల్లాకు వచ్చిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి పశ్చిమ ప్రకాశానికి చెందిన పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. కొందరు బొకేలతో స్వాగతం పలకగా మరికొందరు శాలువాలతో సీఎంను సన్మానించారు.



మహిళా నేతలతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



గుంటక సుబ్బారెడ్డి..



మాజీ ఎమ్మెల్యే ఉడుముల..



సీఎంతో మాట్లాడుతున్న షంషేర్ అలీ బేగ్..



పెద్దదోర్నాల ఎంపీపీ దంపతులు..

కందుల కొనుగోలు ప్రారంభం

తర్లుపాడు: మండల కేంద్రమైన తర్లుపాడులో పీఏసీఎస్ ఆధ్వర్యంలో కందుల కొనుగోలు కేంద్రాన్ని ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, సొసైటీ చైర్మన్ రామిరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏడీఏ సీహెచ్ రమాదేవి హాజరయ్యారు. ఏడీఏ మాట్లాడుతూ.. ప్రభుత్వం కనీస మద్దతు ధర రూ.7 వేలు ప్రకటించిందని, పీఏసీఎస్‌లో బహిరంగ మార్కెట్ ధరకే కొనుగోలు చేస్తారని చెప్పారు. రైతులకు బ్యాగులు, రవాణా చార్జీలను ప్రభుత్వం ఇస్తుందని, మూడు రోజుల్లోనే డబ్బు రైతు ఖాతాలో జమవుతుందని తెలిపారు. ఎంపీపీ భూలక్ష్మి, సొసైటీ చైర్మన్ రామిరెడ్డి, ఏఓ వెంకటేశ్వర్లు, కోఆప్షన్ సభ్యుడు అక్బర్ అలీ, వ్యవసాయ సలహా మండలి సభ్యుడు వి.వెంకటేశ్వర్లు, పోతలపాడు సర్పంచ్ గాయం శ్రీనివాసరెడ్డి, సొసైటీ సీఈఓ చిన్నకాశయ్య, ఆర్‌బీకే సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

16న జాతీయ లోక్ అదాలత్

మార్కాపురం: ఈనెల 16న మార్కాపురం కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్‌అదాలత్ నిర్వహిస్తున్నట్లు మార్కాపురం ఆరో అదనపు జిల్లా జడ్జి మండల న్యాయసేవా సంస్థ అధ్యక్షుడు ఎం.శుభవాణి తెలిపారు. మార్చి 16న జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో అన్ని రకాల సివిల్ కేసులు, రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, మోటారు యాక్సిడెంటు కేసులు, చెక్‌బౌన్స్, ఫ్యామిలీ, బ్యాంకు, టెలిఫోన్, గృహహింస తదితర కేసులు పరిష్కరించుకోవచ్చన్నారు. సివిల్ కేసులో పరిష్కారం చేసినట్లయితే వారు కోర్టుకు కట్టిన ఫీజు వాపస్ చేస్తామన్నారు. ఈ అవకాశాన్ని కక్షిదారులు వినియోగించుకోవాలని సూచించారు.

ఆర్టీసీ సిబ్బందికి సన్మానం

కంభం: ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆర్టీసీ అందిస్తున్న నాణ్యమైన సేవలకు గుర్తింపుగా బుధవారం జరిగిన పాఠశాల వార్షికోత్సవంలో ఆర్టీసీ సిబ్బందిని ఘనంగా సత్కరించారు. గిద్దలూరు డిపోకు చెందిన కండక్టర్‌లు షేక్ ఖాదర్ బాషా, సీహెచ్ నాగేశ్వరరెడ్డి, డ్రైవర్లు షేక్ నాగూర్ వలి, అశోక్‌కుమార్‌లను ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయుడు శామ్యూల్ మాట్లాడుతూ విద్యార్థులను ఇంటి నుంచి పాఠశాలకు, పాఠశాల వదిలిన తర్వాత తిరిగి ఇంటికి తీసుకెళ్లడంలో ఆర్టీసీ మంచి సర్వీసు అందిస్తోందని చెప్పారు. సన్మాన గ్రహీతలను డిపో మేనేజర్ చంద్రశేఖర్, సీఐ మౌనిక అభినందించారు.

611 మందికి వైద్య పరీక్షలు

బేస్తవారిపేట: స్థానిక జెడ్పీ బాలుర హైస్కూల్ ఆవరణలో బుధవారం జగనన్న సురక్ష మెడికల్ క్యాంపు నిర్వహించారు. వైద్యాధికారులు విజయచంద్ర, పద్మావతిబాయ్, వర్షిణి, ఎంఎల్ హెచ్‌పి, కంటి వైద్య నిపుణులు ఇమ్మడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో 611 మందికి వైద్య పరీక్షలు చేశారు. మందులు పంపిణీ చేశారు. ఎంపీటీఓ టి.పార్వతి, హెల్త్ సూపర్‌వైజర్ కళావతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ కార్యకర్తలు కదం తొక్కాలి



బూచేపల్లికి స్వాగతం పలుకుతున్న వైస్ ఎంపీపీ కోటిరెడ్డి



కట్టకిందపల్లెలో శిలాఫలకం ఆవిష్కరిస్తున్న బూచేపల్లి

● బూచేపల్లి శివప్రసాదరెడ్డి

దొనకొండ: గ్రామాల్లో కార్యకర్తలు, నాయకులు, ప్రజలు కదం తొక్కి వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేయాలని దర్శి మాజీ ఎమ్మెల్యే, ఇన్‌చార్జి బూచేపల్లి శివప్రసాదరెడ్డి కోరారు. మండలంలోని కొచ్చెర్లకోట పంచాయతీ పరిధి పుల్లాయపల్లి, కట్టకిందపల్లి, నారపురెడ్డిపల్లి, సిద్ధాయపాలెం, బసిరెడ్డిపల్లి, ఎస్సీ పాలెంలో గ్రామస్తులు మూకుమ్మడిగా మన ఊరికి మన శివన్న కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాదరెడ్డి పాల్గొని ఎన్నికల ప్రచారం చేశారు. తొలుత మహిళలు వారికి పూలమాలలతో స్వాగతం పలికారు. కట్టకిందపల్లి గ్రామంలో చర్చిలో, కొచ్చెర్లకోట శివాలయంలో పూజల్లో పాల్గొన్నారు. కట్టకిందపల్లెలో జెడ్పీ నిధులు రూ.8.50 లక్షలతో నిర్మించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ప్రాంగణం ప్రహరీ, నారపురెడ్డిపల్లెలో జెడ్పీ నిధులు సుమారు రూ.45 లక్షలతో వేసిన తారు రోడ్డును వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొచ్చెర్లకోట పంచాయతీకి రూ.50 లక్షలతో మంచి నీటి సౌకర్యం, సీసీ రోడ్లు, సైడు కాలవలు నిర్మించామన్నారు. జిల్లాకు పశ్చిమ ప్రాంతమైన వెలుగొండ ప్రాజెక్టును ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించి జాతికి అంకితం చేశారన్నారు. తాగునీటికి, సాగు నీటికి ఇబ్బంది లేకుండా ఉంటుందన్నారు. దొనకొండ ప్రాంతంలో త్వరలో పరిశ్రమలు ఏర్పాటు చేసి ఈ ప్రాంతంలో నిరుద్యోగ సమస్య నిర్మూలనకు కృషి చేస్తామన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధితో ముందుకు సాగుతోందని గుర్తు చేశారు. ఏ రాష్ట్రంలో ఏ ముఖ్య మంత్రీ ప్రజలకు చేయని సంక్షేమం మన రాష్ట్రంలో జగనన్న చేసి చూపించారన్నారు. తమ కుటుంబం 2004 నుంచి దర్శి నియోజకవర్గానికి సుపరిచితమని, మరి ముఖ్యంగా దొనకొండ ప్రాంత ప్రజలంటే తమకెంతో ఇష్టమని, గతంలో తమ తండ్రిని ఇండిపెండెంట్ అభ్యర్థిగా గెలిపించారని, తమను 2009లో మంచి మెజార్టీతో గెలిపించారని, అలాగే 2024లో తమను గెలిపించాలని ప్రజలకు పేరు పేరునా నమస్కరించి కోరారు. ఒక జెండాను ఓడించేందుకు మూడు జెండాలు కంకణం కట్టుకున్నాయని, ఎందరు ఏకమై వచ్చినా బావుటా ఎగురవేసేది వైఎస్సార్ సీపీ జెండా నేనన్నారు. 75 ఏళ్లు దాటిన చంద్రబాబు అబద్ధాలు తప్పా నిజం చెప్పడని, అలాంటి వ్యక్తిని ప్రజలు నమ్మే స్థితిలో లేరని శివన్న తెలిపారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ వెంకాయమ్మ మాట్లాడుతూ కొచ్చెర్లకోట పంచాయతీ అంటే తమకు చాలా ఇష్టమని, మీ పంచాయతీకి నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తామని, ఎప్పుడూ సెలయేరులా పారే గుండ్లకమ్మకు లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేసి చెరువులకు నీరు సరఫరా చేస్తే సాగు, తాగునీటికి ఇబ్బంది లేకుండా ఉంటుందన్నారు. మీ శివన్న దర్శి నియోజకవర్గ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నారని, మీ అమూల్యమైన ఓటు ఫ్యాను గుర్తుపై వేసి గెలిపించాలని, అలాగే ఒంగోలు పార్లమెంట్ సభ్యుడు చెవిరెడ్డి భాస్కరరెడ్డికి మరో ఓటు వేసి గెలిపించాలని ఆమె పేరు పేరునా కోరారు. మండల ఇన్‌చార్జి కాపా రమణారెడ్డి, ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి, వైస్ ఎంపీపీ మిట్టా కోటిరెడ్డి, మాజీ కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి, కర్నాటి ప్రసన్నాంజనేయరెడ్డి, సర్పంచ్ కాటే వసంత, ఎంపీటీసీ ఎం.ఆంటోబాబు, గొంగటి పోలిరెడ్డి, చీరాల ఇశ్రాయేలు, డి.ఇస్మాయేల్, కాలూరి రమణయ్య, షేక్ గఫార్, బత్తుల వెంకట సుబ్బయ్య యాదవ్, కోట్ల శ్రీనివాసరెడ్డి, కోటిరెడ్డి, అబ్రహం, మైఖేల్, బాలస్వామి, ఇమ్రాన్‌ఖాన్, ముజాయిద్, గోనె జాకోబు, గొంగటి పెద్దిరెడ్డి, నారాయణ, చీర్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

చిన్నకంభంలో బండలాగుడు పోటీలు

కంభం: భద్రకాళీ సమేత వీరభద్రస్వామి కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 8వ తేదీన మండలంలోని చిన్నకంభంలో వెలసిన వీరభద్రస్వామి ఆలయంలో రెండు పళ్లసైజు బండలాగుడు పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోటీల్లో గెలుపొందిన ఎడ్లజతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ, నాలుగో, ఐదో, ఆరో బహుమతుల కింద రూ.30 వేలు, 25 వేలు, 20 వేలు, 15 వేలు, 10 వేలు, 7 వేలు అందించనున్నట్లు తెలిపారు.

మండల పరిషత్ నూతన భవనం ప్రారంభం



మండల పరిషత్ భవన సముదాయాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

పెద్దదోర్నాల: మండల పరిషత్ నూతన భవన సముదాయాన్ని ఎంపీపీ, జెడ్పీటీసీ దంపతులు బుధవారం ప్రారంభించారు. ఎంపీపీ గుమ్మా పద్మజ, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మా యల్లేష్‌తో పాటు జెడ్పీటీసీ దుమావత్ లతాబాయితో పాటు చంద్రకాంత్‌నాయక్‌లు ప్రత్యేక పూజల నడుమ భవనాన్ని ప్రారంభించారు. సర్పంచ్ చిత్తూరి హారిక, మండల పార్టీ అధ్యక్షుడు గంటా వెంకట రమణారెడ్డి, మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్దుల్ మజీద్, మాజీ ఎంపీపీ జోగి వెంకట నారాయణ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు దర్శనం నాగయ్య, పరుచూరి శీతారామయ్య, రమణయ్య, ఎంపీటీసీ రాజాకృష్ణ, పంచాయితీరాజ్ డీఈ సుబ్బారెడ్డి, ఎంఈఓ మస్తాన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మరోమారు దీవిస్తే.. మరింత సంక్షేమం



వైఎస్సార్ సీపీకి మద్దతు తెలుపుతున్న పొగాకు కూలీలతో కృష్ణచైతన్య

పొదిలి రూరల్: మార్కాపురం సమన్వయకర్త, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు తనయుడు కృష్ణ చైతన్య పొదిలిలో బుధవారం ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ముందుగా పొదిలి–మార్కాపురం అడ్డరోడ్డులో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం 12వ వార్డులో గడప గడపకు వెళ్లి ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలుకరించి సంక్షేమ కరపత్రం అందజేశారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల లబ్ధిని ప్రజలకు వివరించారు. మరింత అభివృద్ధి చేసేందుకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని మరోమారు ఆశీర్వదించాలని కోరారు. త్వరలో నిర్వహించనున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న అన్నా వెంకట రాంబాబు, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, కేవీ రమణారెడ్డి, జిల్లా పంచాయతీరాజ్ విభాగం కార్యదర్శి, కల్లం సుబ్బారెడ్డి, ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాసులు, కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గుజ్జుల సంజీవరెడ్డి, మండల, పట్టణ పార్టీ అధ్యక్షుడు దుగ్గెంపూడి శ్రీనివాసులు, ఎస్కే నూర్జహాన్‌బేగం, వాణిజ్య విభాగం కార్యదర్శి యక్కలి శేషగిరిరావు, మాజీ ఎంపీపీ నరసింహారావు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సాయి రాజేశ్వరరావు, యర్రం వెంకటరెడ్డి, మల్లాపురం నరసింహులు, పులిగొర్ల శ్రీనివాసరావు, జాకీర్, ఫిరోజ్, సింగారెడ్డి వెంకటేశ్వర్లు, గుంటూరి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తారురోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే అన్నా రాంబాబు



శ్యామ్‌కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అన్నా రాంబాబు

కొనకనమిట్ల: మండలంలోని మునగపాడు గ్రామంలో రూ.67 లక్షలతో తారు రోడ్డు నిర్మాణానికి వైఎస్సార్ సీపీ మార్కాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి, ఎమ్మెల్యే అన్నా రాంబాబు బుధవారం రాత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా మాట్లాడుతూ.. మునగపాడు నుంచి మంగాపురం మీదుగా కొండాయపాలెం వరకు తారు రోడ్డు నిర్మాణం పూర్తి చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్న సీఎం వైఎస్ జగన్‌ను తిరిగి సీఎంగా చేసుకోవాలన్నారు. ముందుగా సర్పంచ్ బేతా ధనలక్ష్మి ప్రకాశ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపీపీ మురళీకృష్ణ యాదవ్, జెడ్పీటీసీ ఏడుకొండలు, వైస్ ఎంపీపీ మెట్టు వెంకటరెడ్డి, మండల కన్వీనర్ మోరా శంకరరెడ్డి, జేసీఎస్ సూరవరపు పెద్ద వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ ఉడుముల గురవారెడ్డి, సర్పంచ్‌లు పార్లపల్లి సిద్దానభి, పాతకోట వెంకటరెడ్డి, పావులూరి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్‌లు ఉండేల నారాయణరెడ్డి, గర్రె శ్రీనివాసులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నేత

పొదిలి రూరల్: పొదిలి విశ్వనాథపురంలో ఆర్యా వైశ్య యువ నాయకుడు కనమర్లపూడి శ్యామ్ టీడీపీని వీడి బుధవారం రాత్రి మార్కాపురం సమన్వయకర్త, ఎమ్మెల్యే అన్నా రాంబాబు సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ సందర్భంగా శ్యామ్ మాట్లాడుతూ.. సీఎం జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితుడినై పార్టీలో చేరినట్లు చెప్పారు. త్వరలో మరిన్ని చేరికలు ఉంటాయన్నారు.

సురభేశ్వరకోనలో మహాశివరాత్రి ఉత్సవాలు

కంభం: మండలంలోని తురిమెళ్లలో ఉన్న కనక సురభేశ్వర యల్లమ్మకోన పుణ్యక్షేత్రంలో ఈ నెల 8వ తేదీ నుంచి 10వ తేదీ వరకు మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు గోగులదిన్నె జయసింహారెడ్డి, గోగులదిన్నె వెంగళరెడ్డి బుధవారం ప్రకటనలో తెలిపారు. మూడు రోజుల పాటు గోగులదిన్నె వారితో అన్నదానం ఉంటుందన్నారు.

ఆది దంపతులకు సూర్యకిరణాభిషేకం

కురిచేడు: స్థానిక శ్రీ జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీ కాళహస్తీశ్వరస్వామి ఆలయంలోని మూల విరాట్‌లకు సూర్యకిరణాలతో అభిషేకం జరిగింది. 30 అడుగుల దూరంలో గర్భగుడిలో ఉన్న శ్రీ కాలహస్తీశ్వరస్వామి, జ్ఞానప్రసూనాంబ మూల విరాట్‌లను సూర్యనారాయణుడు తన కిరణాలతో మూల విరాట్‌లను కింద నుంచి పైవరకు కిరణాలతో అభిషేకించాడు. ప్రతి ఏడాది ఉత్తరాయణ పుణ్యకాలం ఆరంభంలో, దక్షిణాయనపుణ్యకాలం ఆరంభంలో ఈ అద్భుత సన్నివేశం జరుగుతుంది. భక్తులు ఆ దృశ్యాలను చూసి శివపంచాక్షరీ మంత్రాన్ని పఠించి ఆనందపరవశులయ్యారు.

శ్రీశైలం, రామతీర్థానికి ప్రత్యేక బస్సులు

పొదిలి రూరల్: మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలం, రాయతీర్థానికి పొదిలి డిపో నుంచి ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డీఎం జె.సుందరరావు తెలిపారు. శుక్రవారం ఉదయం 5 గంటల నుంచి శ్రీశైలానికి 25 బస్సులు, రామతీర్థానికి 10 బస్సులు నడుపుతున్నట్లు డీఎం వెల్లడించారు.

మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి



బహుమతులు అందిస్తున్న వెన్నా, పక్కన దద్దాల

మార్కాపురం టౌన్: మహిళల అభ్యున్నతికి రాష్ట్రంలోని వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఆర్థిక ప్రోత్సాహం అందిస్తోందని, సంక్షేమ పథకాలను ఉపయోగించుకుని అభివృద్ధి చెందాలని ఏపీ పొల్యూషన్ బోర్డు సభ్యులు, వీహెచ్‌ఆర్ విద్యా సంస్థల కార్యదర్శి వెన్నా హనుమారెడ్డి పేర్కొన్నారు. ఈనెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ముందస్తు వేడుకలను బుధవారం కళాశాలలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులకు క్రీడా పోటీలు నిర్వహించారు. విజేతలకు వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణతో కలిసి వెన్నా హనుమారెడ్డి బహుమతులు అందించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఉషా ఈశ్వరన్ పాల్గొన్నారు.